# కవి 'పల్లిపట్టు'కి సాహిత్య అకాడమీ పురస్కారం

న్యూఢిల్లీ, డిసెంబరు 27(ఆంధ్రజ్యోతి): కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కారాన్ని కవి పల్లిపట్టు నాగరాజు అందుకున్నారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో సాహిత్య అకాడమీ ఉపాధ్యక్షుడు మాధవ్ కౌశిక్ చేతుల మీదుగా ఆయన అవార్డు స్వీకరించారు. నాగరాజు రచించిన "యాలై పూడ్చింది" కవితా సంపుటికి ఈ అవార్డు లభించింది. చిత్తూరు జిల్లా సత్యవేడుకు చెందిన నాగరాజు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి కె.శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.